అంటే సరైన అవయవాలు అమర్చాడు.

٢٤٨٠ - [ ٢٤ ] ( لم تتم دراسته ) (٧٦٣/٢)

وَعَنْ مُسْلِمِ بْنِ أَبِيْ بَكْرَةَ قَالَ: كَانَ أَبِيْ يَقُوْلُ فِيْ دُبُرِ الصَّلَاةِ: "اَللّٰهُمَّ إِنْ أَعُوْذُ بِكَ مِنَ الْكُفْرِ وَالْفَقْرِ وَعَذَابِ الْقَبْرِ". فَكُنْتُ أَقُوْلُهُنَّ فَقَالَ: أَيْ بُنَيّ عَمَّنْ أَخَذْتَ هٰذَا؟ قُلْتُ: عَنْكَ قَالَ: إِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ يَقُوْلُهُنَّ فِيْ دُبُرِ الصَّلَاةِ. رَوَاهُ النَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ

إِلَّا أَنَّهُ لَمْ يَذْكُرْ فِيْ دُبُرِ الصَّلَاةِ وَرَوَى أَحْمَدُ لَفْظُ الْحَدِيْثِ وَعِنْدَهُ: فِيْ دُبُرِ كُلِّ صَلَاةٍ.

2480. (24) [2/763-అపరిశోధితం]

ముస్లిమ్ బిన్ అబీ బక్‌రహ్ (ర) కథనం: మా తండ్రిగారు ప్రతి విధి నమా'జు తర్వాత ఈ దు'ఆను పఠించేవారు, "అల్లాహుమ్మ ఇన్నీ అ'ఊజుబిక మినల్ కుఫ్‌రి వల్ ఫఖ్‌రి వ అజా'బిల్ ఖబ్‌రి." - 'ఓ నా ప్రభూ! అవిశ్వాసం నుండి, దారిద్ర్యం నుండి, సమాధి శిక్ష నుండి నేను నీ శరణు కోరుతున్నాను." నేను కూడా ఆ వచనాలను చదవసాగాను. మాతండ్రిగారు, 'కుమారా! ఈ వచనాలు ఎవరివద్ద నేర్చుకున్నావు,' అని అడిగారు. నేను, 'మీ నుండి,' అని సమాధానం ఇచ్చాను. అప్పుడు మా తండ్రిగారు, 'ప్రవక్త (స) విధి నమా'జుల తర్వాత ఈ వచనాలను పలికేవారు,' అని అన్నారు. (నసాయి', తిర్మిజి', అ'హ్మద్)

٢٤٨١ - [ ٢٥ ] ( لم تتم دراسته ) (٧٦٤/٢)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "أَعُوْذُ بِاللهِ مِنَ الْكُفْرِ وَالدَّيْنِ". فَقَالَ رَجُلٌ: يَا رَسُوْلَ اللهِ أَتَعْدِلُ الْكُفْرُ بِالدَّيْنِ؟ قَالَ: "نَعَمْ".

وَفِيْ رِوَايَةٍ "اَللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنَ الْكُفْرِ وَالْفَقْرِ". قَالَ رَجُلٌ: وَيُعْدَلَانِ؟ قَالَ: "نَعَمْ". رَوَاهُ النَّسَائِيُّ.

---

క'అబ్ (ర)'ఉమర్ (ర), సుహైబ్, 'ఆయి'షహ్ వద్ద ఖుర్ఆన్ హదీసుల విద్య నభ్యసించారు. ఇతని జ్ఞాన సంపన్నత, విద్యా పరిపూర్ణతల గురించి పండితులందరూ ఏకాభిప్రాయం కలిగి ఉన్నారు. ఇతను క'అబ్ అహ్‌బార్ అనే పేరుతో ప్రఖ్యాతి గాంచారు. 'ఉస్మా'న్ పరిపాలనా కాలంలో 32 హిజ్రీ శకంలో సిరియా దేశంలో మరణించారు. (తబఖాత్ ఇబ్నె స'అద్)

2481. (25) [2/764-అపరిశోధితం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: నేను ప్రవక్త (స)ను ఇలా పఠిస్తూ ఉండగా విన్నాను. *"అ'ఊజు బిల్లాహి మినల్ కుఫ్‌రి వద్దైని"* - 'ఓ నా ప్రభూ! అవిశ్వాసం నుండి, రుణం నుండి నేను నీ శరణు కోరుతున్నాను.' ఒక వ్యక్తి, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! అవిశ్వాసం రుణం సమానమా?' అని అన్నాడు. ప్రవక్త (స), 'అవును,' అని అన్నారు.

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, "అల్లాహుమ్మ ఇన్నీ అ'ఊజుబిక మినల్ కుఫ్రి వల్‌ఫఖ్‌రి." - 'ఓ నా ప్రభూ! అవిశ్వాసం నుండి, దారిద్ర్యం నుండి నేను నీ శరణు కోరుతున్నాను.' ఒక వ్యక్తి, 'రెండూ సమానమేనా?' అని అడిగాడు. ప్రవక్త (స), 'అవును,' అని అన్నారు.[83] (నసాయి')

=====

## ٩- بَابُ جَامِعِ الدُّعَاءِ

## 9. సమగ్రమైన దు'ఆలు

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٢٤٨٢ - [ ١ ] ( متفق عليه ) (٧٦٥/٢)

عَنْ أَبِيْ مُوْسَى الْأَشْعَرِيِّ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم: أَنَّهُ كَانَ يَدْعُوْ بِهٰذَا الدُّعَاءِ: "اَللّٰهُمَّ اغْفِرْ لِيْ خَطِيْئَتِيْ وَجَهْلِيْ وَإِسْرَافِيْ فِيْ أَمْرِيْ. وَمَا أَنْتَ أَعْلَمُ بِهِ مِنِّيْ اَللّٰهُمَّ اغْفِرْ لِيْ جِدِّيْ وَهَزْلِيْ وَخَطَئِيْ وَعَمَدِيْ وَكُلُّ ذٰلِكَ عِنْدِيْ. اَللّٰهُمَّ اغْفِرْ لِيْ مَا قَدَّمْتُ وَمَا أَخَّرْتُ وَمَا أَسْرَرْتُ وَمَا أَعْلَنْتُ وَمَا أَنْتَ أَعْلَمُ بِهِ مِنِّيْ. أَنْتَ الْمُقَدِّمُ وَأَنْتَ الْمُؤَخِّرُ وَأَنْتَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيْرٌ".

2482. (1) [2/765-ఏకీభవితం]

అబూ మూసా అష్'అరీ (ర) కథనం: ప్రవక్త (స) ఈ దు'ఆను పఠించేవారు,

"అల్లాహుమ్మగ్ ఫిర్‌లీ ఖతీఅతీ వజహ్‌లీ వ ఇస్రాఫి, ఫీఅమరీ వమా అన్‌త అ'అలము బిహీ మిన్నీ, అల్లాహుమ్మ'గ్ ఫిర్‌లీ జిద్దీ వ హ'జ్‌లీ, వ ఖతయీ, వ అమదీ వ కుల్లు జా'లిక ఇందీ, అల్లాహుమ్మ'గ్‌ఫిర్‌లీ

---

83) వివరణ-2481: అవిశ్వాసం, రుణం ఎందుకు సమానమంటే రుణభారమున్నవ్యక్తి అవిశ్వాసాన్ని అవలంబిస్తాడు. లేదా దారిద్ర్యానికి గురయినప్పుడు అవిశ్వాసాన్ని అవలంబిస్తాడు.

మా ఖద్దమ్తు వమా అఖ్ఖర్తు వమా అస్రర్తు వమా ఆలన్తు వమా అంత అ'అలము బిహీ మిన్నీ అంతల్ ముఖద్దము వ అంతల్ ముఅఖ్ఖిరు. వ అంత 'అలా కుల్లి షయ్ఇన్ ఖదీర్.'' - 'ఓ నా ప్రభూ! నా తప్పులను, మూర్ఖత్వాన్ని, ఆచరణలో హద్దుమీరి ప్రవర్తించటాన్ని, నా కంటే నీవు ఎరిగినవాటిని క్షమించు. ఓ నా ప్రభూ! ఎగతాళిద్వారా చేసినపాపాలను లేదా ఏమరు పాటుకు గురై లేదా ఉద్దేశ్యపూర్వకంగా చేసిన పాపాలను నాలో ఉన్నచెడునుక్షమించు. ఓనాప్రభూ! ఇంతకు ముందు చేసిన పాపాలను, తరువాతచేసిన పాపాలను, బహిరం గంగా చేసిన పాపాలను, రహస్యంగా చేసిన పాపాలను, నా కంటే అధికంగా నీకు తెలిసిన పాపాలను అన్నిటినీ క్షమించు. నీవే ముందుకు సాగించే వాడవు. నీవే వెనక్కి నెట్టేవాడవు. నీవు సమస్త విషయాలపై శక్తి గలవాడవు.' (బు'ఖారీ, ముస్లిమ్)

٢٤٨٣ - [ ٢ ] ( صحيح ) (٧٦٥/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "اَللّٰهُمَّ أَصْلِحْ لِيْ دِيْنِيَ الَّذِيْ هُوَ عِصْمَةُ أَمْرِيْ. وَأَصْلِحْ لِيْ دُنْيَايَ الَّتِيْ فِيْهَا مَعَاشِيْ. وَأَصْلِحْ لِيْ آخِرَتِيْ الَّتِيْ فِيْهَا مَعَادِيْ. وَاجْعَلِ الْحَيَاةَ زِيَادَةً لِّيْ فِيْ كُلِّ خَيْرٍ. وَّاجْعَلِ الْمَوْتَ رَاحَةً لِّيْ مِنْ كُلِّ شَرٍّ". رَوَاهُ مُسْلِمٌ.

2483. (2) [2/765-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఈ దు'ఆను పఠించేవారు,

''అల్లాహుమ్మ అ'స్లిహ్ లీ దీని యల్లజీ హువ 'ఇ'స్మతు అమ్రీ వ అ'స్లిహ్లీ దున్యాయ అల్లతీ ఫీహా మఆషీ వ అ'స్లిహ్లీ ఆ'ఖిరతీ అల్లతీ ఫీహా మ'ఆదీ వజ్అలిల్ 'హయాత 'జియాదతన్లీ ఫి కుల్లి 'ఖైరిన్ వజ్అలిల్ మౌత రా'హతన్లీ మిన్కుల్లి షర్రిన్.'' - 'ఓ నా ప్రభూ! నా ధర్మాన్ని సంస్కరించు, అదే నా అంతిమ పర్యవసానాన్ని రక్షించేది. నా ప్రాపంచిక వ్యవహారాన్ని చక్కబెట్టు. ఎందుకంటే అందులో నా జీవనోపాధి ఉంది. ఓ నా ప్రభూ! నా పరలోక జీవితాన్ని చక్కదిద్దు. మరణానంతరం నేను తిరిగి అక్కడికే వెళ్ళ వలసి ఉంది. నా పుణ్యకార్యాలు పెరిగి పోయేందుకు అనువుగా, నా జీవితాన్ని తీర్చిదిద్దు. అన్ని రకాల చెడుల నుండి కాపాడు కోవటానికి వీలుగా మరణాన్ని నాకొరకు సుఖవంతం చేయి.'' (ముస్లిమ్)

٢٤٨٤ - [ ٣ ] ( صحيح ) (٧٦٥/٢)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم أَنَّهُ كَانَ يَقُوْلُ: "اَللّٰهُمَّ إِنِّيْ أَسْأَلُكَ الْهُدَى وَالتُّقَى وَالْعَفَافَ وَالْغِنَى". رَوَاهُ مُسْلِمٌ.

2484. (3) [2/765-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) ఈ దు'ఆ పఠించేవారు,

''అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుకల్ హుదా వత్తుఖా వల్'అఫాఫ వల్'గినా'' - 'ఓ నా ప్రభూ! నాకు సన్మార్గాన్ని, దైవ భీతిని, శీలాన్ని, నిరపేక్షా భావాన్ని ప్రసాదించమని వేడు కుంటున్నాను.' (ముస్లిమ్)

٢٤٨٥ - [ ٤ ] ( صحيح ) (٧٦٥/٢)

وَعَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ لِي رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: قُلِ "اَللّٰهُمَّ اهْدِنِيْ وَسَدِّدْنِيْ". وَاذْكُرْ بِالْهُدَى هِدَايَتَكَ الطَّرِيْقَ وَبِالسَّدَادِ سَدَادَ السَّهْمِ". رَوَاهُ مُسْلِمٌ .

2485. (4) [2/765-దృఢం]

'అలీ (ర) కథనం: ప్రవక్త (స) నన్ను ఈ దు'ఆ పఠించమని ఉపదేశించారు. ''అల్లాహుమ్మహ్దినీ వ సద్దిద్నీ.'' - 'ఓ నా ప్రభూ! రుజు మార్గాన్ని ప్రసాదించు మరియు నన్ను మార్గంలో పెట్టు.' ఒకవేళ నీవు రుజు మార్గ భాగ్యం అర్థిస్తే, సత్యమార్గ భాగ్యం ప్రసాదించమని అర్థించు. సత్యమార్గంపై పెట్టటమంటే బాణంలా తిన్నగా ఉండే భాగ్యం ప్రసాదించమని కోరాలి. (ముస్లిమ్)

٢٤٨٦ - [ ٥ ] ( صحيح ) (٧٦٦/٢)

وَعَنْ أَبِيْ مَالِكٍ الْأَشْجَعِيِّ عَنْ أَبِيْهِ قَالَ: كَانَ الرَّجُلُ إِذَا أَسْلَمَ عَلَّمَهُ النَّبِيُّ صلى الله عليه وسلم اَلصَّلَاةَ. ثُمَّ أَمَرَهُ أَنْ يَّدْعُوَ بِهٰؤُلَاءِ الْكَلِمَاتِ: "اَللّٰهُمَّ اغْفِرْ لِيْ وَارْحَمْنِيْ وَاهْدِنِيْ وَعَافِنِيْ وَارْزُقْنِيْ". رَوَاهُ مُسْلِمٌ.

2486. (5) [2/766-దృఢం]

అబూ మాలిక్ అష్జ'యీ (ర) కథనం: అతని తండ్రి గారి కథనం, ఎవరైనా ఇస్లామ్ స్వీకరిస్తే ప్రవక్త (స) అతనికి నమా'జ్ నేర్పేవారు. ఆ తరువాత ఈ వచనాలను పఠించి దు'ఆ చేయమని ఆదేశించేవారు.

''అల్లా హుమ్మ'గ్ఫిర్లీ వర్'హమ్నీ వహ్దినీ వ ఆఫినీ వర్'జుఖ్నీ.'' - 'ఓ నా ప్రభూ! నన్ను క్షమించు నాపై దయ చూపు, నాకు సన్మార్గం చూపు, నన్ను సురక్షితంగా ఉంచు, నాకు ఉపాధి ప్రసాదించు.' (ముస్లిమ్)

సులభతరం చేయి. దుర్మార్గులకు వ్యతిరేకంగా నాకు సహాయం చేయి, ఓ నా ప్రభూ! నీ కృతజ్ఞుడిగా, నిన్ను స్మరించేవానిగా, నీకు భయపడేవానిగా, నీ ఆదేశం పాలించే వానిగా, నీ వైపు మరలేవానిగా చేయి, ఓ నా ప్రభూ! నా పశ్చాత్తాపాన్ని స్వీకరించు, నా పాపాలను శుభ్రపరచు. నా దు'ఆను స్వీకరించు, నా ఆధారాన్ని స్థిరంగా ఉంచు. నా నాలుకను సరిచేయి, నా హృదయానికి రుజుమార్గం ప్రసాదించు. నా హృదయంలో ఉన్న నీచత్వాన్ని తీసివేయి.' (తిర్మిజి', అబూ దావూద్, ఇబ్నె మాజహ్)

٢٤٨٩ - [ ٨ ] ( صحيح ) (٧٦٦/٢)

وَعَنْ أَبِيْ بَكْرٍ قَالَ: قَامَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم عَلَى الْمِنْبَرِ ثُمَّ بَكَى فَقَالَ: سَلُوْا اللهَ "الْعَفْوَ وَالْعَافِيَةَ". فَإِنَّ أَحَدًا لَمْ يُعْطَ بَعْدَ الْيَقِيْنِ خَيْرًا مِّنَ الْعَافِيَةِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ. وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ حَسَنٌ غَرِيْبٌ إِسْنَادً ا.

2489. (8) [2/766-దృఢం]

అబూ బకర్ (ర) కథనం: ప్రవక్త (స) మెంబరుపై నిలబడి ఏడ్వసాగారు. ఆ వెంటనే, "మీరు అల్లాహ్‌ను క్షమాపణ, క్షేమం అర్థించండి, ఎందుకంటే విశ్వసించిన తరువాత ఎవ్వ రికీ క్షేమాన్ని మించింది ప్రసాదించ బడలేదు అని హితబోధ చేశారు." (అల్ బఖరహ్, **2:286**). (తిర్మిజి' / ప్రామాణికం - ఆధారాల రీత్య ఏకోల్లేఖనం, ఇబ్నె మాజహ్)

٢٤٩٠ - [ ٩ ] ( لم تتم دراسته ) (٧٦٧/٢)

وَعَنْ أَنَسٍ أَنَّ رَجُلًا جَاءَ إِلَى النَّبِيِّ صلى الله عليه وسلم فَقَالَ: يَا رَسُوْلَ اللهِ أَيُّ الدُّعَاءِ أَفْضَلُ؟ قَالَ: سَلْ رَبَّكَ: "الْعَافِيَةَ وَالْمُعَافَاةَ فِيْ الدُّنْيَا وَالْآخِرَةِ". ثُمَّ أَتَاهُ فِيْ الْيَوْمِ الثَّانِيْ. فَقَالَ: يَا رَسُوْلَ اللهِ أَيُّ الدُّعَاءِ أَفْضَلُ؟ فَقَالَ لَهُ مِثْلَ ذَلِكَ ثُمَّ أَتَاهُ فِيْ الْيَوْمِ الثَّالِثِ. فَقَالَ لَهُ مِثْلَ ذَلِكَ قَالَ: "فَإِذَا أُعْطِيْتَ الْعَافِيضةَ وَالْمُعَافَاةَ فِيْ الدُّنْيَا وَالْآخِرَةِ فَقَدْ أَفْلَحْتَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ حَسَنٌ غَرِيْبٌ إِسْنَادًا.

2490. (9) [2/767-అపరిశోధితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) వద్దకు ఒక వ్యక్తి వచ్చి ఓ అల్లాహ్ ప్రవక్తా! ఏ దు'ఆ అన్నిటి కంటే ఉత్తమమైనది?' అని ప్రశ్నించాడు. ప్రవక్త (స) "నీవు నీ ప్రభువును, క్షేమాన్ని, జీవితంలో ధార్మికతలో రక్షణను అర్థించాలి. అంటే ఇలా అనాలి, "రబ్బి ఇన్నీ అస్అలుకల్ 'ఆఫియత వల్ ము'ఆఫాత ఫి ద్దునియా

٢٤٨٧ - [ ٦ ] ( متفق عليه ) (٧٦٦/٢)

وَعَنْ أَنَسٍ قَالَ: كَانَ أَكْثَرُ دُعَاءِ النَّبِيِّ صلى الله عليه وسلم: ("اَللّٰهُمَّ أٰتِنَا فِيْ الدُّنْيَا حَسَنَةً وَفِيْ الْآخِرَةِ حَسَنَةً وَّقِنَا عَذَابَ النَّارِ"، ٢: ٢٠١ )

2487. (6) [2/766-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) సర్వసాధా రణంగా ఈ దు'ఆను పఠించేవారు,

"*అల్లాహుమ్మ ఆతినా ఫిద్దునియా 'హసనతన్ వఫిల్ ఆ'ఖిరతి 'హసనతన్ వఖినా 'అజా'బన్నా ర్.*"- 'ఓ మా ప్రభూ! మాకు ఇహలోకంలో మంచిని మరియు పరలోకంలో కూడా మంచిని ప్రసాదించు. మరియు మమ్మల్ని నరకాగ్ని నుండి కాపాడు.' (అల్ బఖరహ్, **2:201**).(ముస్లిమ్)

## రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

٢٤٨٨ - [ ٧ ] ( لم تتم دراسته ) (٧٦٦/٢)

عَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَدْعُوْ يَقُوْلُ: "رَبِّ أَعِنِّيْ وَلَا تُعِنْ عَلَيَّ. وَانْصُرْنِيْ وَلَا تَنْصُرْ عَلَيَّ. وَامْكُرْ لِيْ وَلَا تَمْكُرْ عَلَيَّ. وَاهْدِنِيْ وَيَسِّرِ الْهُدَى لِيْ. وَانْصُرْنِيْ عَلَيَّ مَنْ بَغَى عَلَيَّ. رَبِّ اجْعَلْنِيْ لَكَ شَاكِرًا، لَكَ ذَاكِرًا، لَكَ رَاهِبًا، لَكَ مِطْوَاعًا، لَّكَ مُخْبِتًا، إِلَيْكَ أَوَّاهًا مُنِيبًا، رَبِّ تَقَبَّلْ تَوْبَتِيْ وَاغْسِلْ حَوْبَتِيْ وَأَجِبْ دَعْوَتِيْ وَثَبِّتْ حُجَّتِيْ وَسَدِّدْ لِسَانِيْ وَاْهِد قَلْبِيْ وَاسْلُلْ سَخِيْمَةَ صَدْرِيْ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهُ.

2488. (7) [2/766-అపరిశోధితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ఈ దు'ఆను పఠించే వారు, "రబ్బి అ'ఇన్నీ వలా తు'ఇన్ 'అలయ్య, వన్'సుర్‌నీ వలాతన్'సుర్ 'అలయ్య, వమ్‌కుర్‌లీ వలా తమ్‌కుర్ అలయ్య, వహ్‌దినీ వయస్'స్సిరిల్ హుదా లీ, వన్'సుర్‌నీ అలా మన్‌బ'గా అలయ్య, రబ్బిజ్'అల్‌నీ లక షాకిరన్, లక జా'కిరన్, లక రా'హిబన్, లక మిత్ వా'అన్, లక ముఖ్‌బితన్, ఇలైక అవ్వా'హన్ మునీబన్ . రబ్బి తఖబ్బల్ తౌబతీ, వగ్సిల్ హౌబతీ, వ అజిబ్ దావతీ, వసబ్బిత్ 'హుజ్జతీ, వసద్దిద్‌లిసానీ, వహ్‌ది ఖల్‌బీ, వస్లుల్ సఖీమత 'సద్‌రీ." - 'ఓ నా ప్రభూ! నాకు సహాయం చేయి, నాకు వ్యతిరేకంగా సహాయం చేయకు. నాకు ఆధిక్యతను ప్రసాదించు నన్ను ఓటమికి గురిచేయకు, నాకు మార్గాన్ని చూపు, నాకు వ్యతిరేకంగా శత్రువులకు మార్గం చూపకు. నాకు రుజుమార్గాన్ని చూపు, నా కోసం రుజుమార్గాన్ని

వల్ ఆ'ఖరతి." - 'ఓ నా ప్రభూ! నిన్ను క్షేమాన్ని, ఉభయలోకాల్లో క్షమాపణను అర్థిస్తున్నాను.' రెండవ రోజు మళ్ళీ ఆ వ్యక్తి వచ్చాడు. 'ఓ అల్లాహ్ ప్రవక్తా! ఏ దు'ఆ అన్నిటికంటే గొప్పది? ' అని ప్రశ్నించాడు. ప్రవక్త (స), 'మొదటి రోజు ఇచ్చిన సమాధానమే మళ్ళీ ఇచ్చారు. మళ్ళీ మూడవ రోజు ఆ వ్యక్తి వచ్చి మళ్ళీ అలాగే ప్రశ్నించాడు. ప్రవక్త (స) మళ్ళీ ఆ విధంగానే సమాధానం ఇచ్చారు. ప్రవక్త (స) "నీకు క్షేమాన్ని, జీవితం, ధార్మికతలో రక్షణ ఇవ్వబడితే, నీవు సాఫల్యం పొందినట్లే. ఇంకా నీవు నీ లక్ష్యంలో సాఫల్యం పొందినట్లే అని అన్నారు." (తిర్మిజి'/ ప్రామాణికం - ఆధారాల రీత్యా ఏకోల్లేఖనం, ఇబ్నె మాజహ్)

٢٤٩١ - [ ١٠ ] ( لم تتم دراسته ) (٧٦٧/٢)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ يَزِيْدَ الْخَطْمِيِّ عَنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم أَنَّهُ كَانَ يَقُوْلُ فِيْ دُعَائِهِ: "اَللّٰهُمَّ ارْزُقْنِيْ حُبَّكَ وَحُبَّ مَنْ يَّنْفَعُنِيْ حُبُّهُ عِنْدَكَ. اَللّٰهُمَّ مَا رَزَقْتَنِيْ مِمَّا أُحِبُّ فَاجْعَلْهُ قُوَّةً لِيْ فِيْمَا تُحِبُّ. اَللّٰهُمَّ مَا زَوَيْتَ عَنِّيْ مِمَّا أُحِبُّ. فَاجْعَلْهُ فِرَاغًا لِّيْ فِيْمَا تُحِبُّ". رَوَاهُ التِّرْمِذِيُّ.

2491. (10) [2/767-అపరిశోధితం]

'అబ్దుల్లాహ్ బిన్ య'జీద్ 'ఖ'త్మి (ర) కథనం: ప్రవక్త (స) తన దు'ఆలో ఇలా పలికేవారు, "అల్లా హుమ్మర్ 'జుఖ్నీ 'హుబ్బక వ'హుబ్బ మయ్యన్ఫ'ఉనీ 'హుబ్బుహూ 'ఇన్దక ,అల్లాహుమ్మ మా ర'జఖ్తనీ మిమ్మా ఉ'హిబ్బు ఫజ్అల్హు ఖువ్వతల్లీ ఫీమా తు'హిబ్బు, అల్లాహుమ్మ మాజవైత అన్నీ మిమ్మా ఉ'హిబ్బు ఫజ్అల్హు ఫరా'గల్లీ ఫీమా తు'హుబ్బు." - 'ఓ నా ప్రభూ! నాకు నీ ప్రేమను, నీవద్ద నాకు లాభం చేకూర్చే వారి ప్రేమను ప్రసాదించు, ఓ నా ప్రభూ! నీవు నాకిచ్చే ప్రేమను నీకిష్టమైన వాటిలో నాకు బలం చేకూర్చు. ఓ నా ప్రభూ! నీవు నాకు ప్రసాదించిన ప్రియమైనవాటిలో, నీకు ఇష్టమైన వాటిలో నిమగ్నమై ఉన్నట్లు నాకు స్థిరత్వాన్ని ప్రసాదించు." (తిర్మిజి')

٢٤٩٢ - [ ١١ ] ( لم تتم دراسته ) (٧٦٧/٢)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَلَمَّا كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقُوْمُ مِنْ مَّجْلِسٍ حَتّٰى يَدْعُوْ بِهٰؤُلَاءِ الدَّعْوَاتِ لِأَصْحَابِهِ: "اَللّٰهُمَّ اقْسِمْ لَنَا مِنْ خَشْيَتِكَ مَا تَحُوْلُ بِهِ بَيْنَنَا وَبَيْنَ مَعَاصِيْكَ. وَمِنْ طَاعَتِكَ مَا تُبَلِّغُنَا بِهِ جَنَّتَكَ. وَمِنَ الْيَقِيْنِ مَا تُهَوِّنُ بِهِ عَلَيْنَا مُصِيْبَاتِ الدُّنْيَا وَمَتِّعْنَا بِأَسْمَاعِنَا وَأَبْصَارِنَا وَقُوَّتِنَا مَا أَحْيَيْتَنَا وَاجْعَلْهُ الْوَارِثَ مِنَّا وَاجْعَلْ ثَأْرَنَا عَلَى مَنْ ظَلَمَنَا وَانْصُرْنَا عَلَى مَنْ عَادَانَا وَلَا تَجْعَلْ مُصِيْبَتَنَا فِيْ دِيْنِنَا وَلَا تَجْعَلِ الدُّنْيَا أَكْبَرُ هَمِّنَا وَلَا مَبْلَغَ عِلْمِنَا وَلَا تُسَلِّطْ عَلَيْنَا مَنْ لَّا يَرْحَمُنَا". رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هٰذَا حَدِيْثٌ حَسَنٌ غَرِيْبٌ.

2492. (11) [2/767-అపరిశోధితం]

'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) అనుచరుల సమావేశం నుండి లేచి అనుచరుల కొరకు ఆ సమావేశంలో దు'ఆ చేసేవారు. "అల్లాహుమ్మఖ్సిమ్ లనా మిన్ 'ఖష్యతిక, మాత'హూలు బిహీ బైననా వబైన మ'ఆసీక, వమిన్ తా'అతిక మా తుబల్లి'గునా బిహీ జన్నతక, వ మినల్ యఖీని మాతు'హవ్విను బిహీ అలైనా ము'సీబాతి ద్దునియా, వ మత్తినా బిఅస్ మాయి'నా వఅబ్'సారినా వ ఖువ్వతినా మా అ'హ్ యయ్తనా ,వజ్అల్'హుల్ వారిస' మిన్నా ,వజ్అల్ సారనా 'అలా మన్ "జలమనా, వన్'సుర్నా 'అలా మన్ అ'అదానా, వలా తజ్అల్ ము'సీబతనా ఫీ దీనినా, వలాతజ్అలిద్దునియా అక్బర 'హమ్మినా, వలామబ్ల'గ 'ఇల్మినా, వలాతు'సల్లిత్ అలైనా మన్ లా యర్హమునా." - 'ఓ నా ప్రభూ! నీ భయాన్ని మాకు పంచిపెట్టు. అది మాకు నీ అవిధేయతకు మధ్య అడ్డుతెర కావాలి. మాకు విధేయత ప్రసాదించు. అది మమ్మల్ని స్వర్గానికి చేర్చాలి. మాకు గట్టి నమ్మకం ప్రసాదించు. దానివల్ల ఇహలోక కష్టాలు మాకు చాలా తేలిక అయి పోవాలి. మాకు సజీవంగా ఉంచినంత వరకు మా చెవులలో, కళ్ళలో, శక్తి యుక్తులలో లాభాన్ని చేకూర్చు. వాటిలో ప్రతి ఒక్కదాన్ని మా వారసులుగా చేయి. మాకోపాన్ని మా దౌర్జన్యపరులపై వేయి. మా శత్రువులకు వ్యతిరేకంగా మాకు సహాయం చేయి. మా ధార్మికతలో కష్టాలకు గురిచేయకు. ప్రాపంచిక జీవితాన్ని మా దుఃఖాలకు మూలంగా, మా జ్ఞానం చేరిన చోటుగా చేయకు. ఇంకా మాపై కఠోర మనస్కులను అవతరింపజేయకు.' (తిర్మిజి' / ప్రామాణికం-ఏకోల్లేఖనం)

٢٤٩٣ - [ ١٢ ] ( لم تتم دراسته ) (٧٦٨/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "اَللّٰهُمَّ انْفَعْنِيْ بِمَا عَلَّمْتَنِيْ وَعَلِّمْنِيْ مَا يَنْفَعُنِيْ وَزِدْنِيْ عِلْمًا الْحَمْدُ لِلّٰهِ عَلَى كُلِّ حَالٍ وَأَعُوْذُ بِاللهِ مِنْ حَالِ أَهْلِ النَّارِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ .

وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ إِسْنَادًا.

2493. (12) [2/767-అపరిశోధితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఈ దు'ఆను పఠించేవారు, "అల్లాహుమ్మన్ఫ'అనీ బిమా 'అల్లమ్తనీ, వ 'అల్లిమ్నీ మా యన్ఫఉనీ, వ'జిద్నీ 'ఇల్మన్, అల్'హమ్దులిల్లాహి 'అలాకుల్లి 'హాలిన్, వ అ'ఊజుబిల్లాహి మిన్ 'హాలి అహ్లిన్నారి." - 'ఓ నా ప్రభూ! నీవు నాకు నేర్పినదాని ద్వారా నాకు లాభం చేకూర్చు, ఇంకా నాకు లాభం చేకూర్చేదాన్ని నాకు నేర్పు. ఇంకా నా జ్ఞానాన్ని వృద్ధిపరచు. ఎల్లవేళలా స్తోత్రాలన్నీ అల్లాహ్ కొరకే. ఇంకా నరకవాసుల దుస్థితి నుండి నేను అల్లాహ్‌ను శరణు కోరుతున్నాను." (తిర్మిజి'/ ఆధారాల రీత్యా ఏకోల్లేఖనం, ఇబ్నె మాజహ్)

٢٤٩٤ - [ ١٣ ] ( لم تتم دراسته ) (٧٦٨/٢)

وَعَنْ عُمَرَ بْنِ الْخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا نَزَلَ عَلَيْهِ الْوَحْيُ سُمِعَ عِنْدَ وَجْهِهِ دَوِيٌّ كَدَوِيِّ النَّحْلِ. فَأُنْزِلَ عَلَيْهِ يَوْمًا فَمَكَثْنَا سَاعَةً فَسُرِّيَ عَنْهُ فَاسْتَقْبَلَ الْقِبْلَةَ وَرَفَعَ يَدَيْهِ وَقَالَ: "اَللّٰهُمَّ زِدْنَا وَلَا تَنْقُصْنَا وَأَكْرِمْنَا وَلَا تُهِنَّا وَأَعْطِنَا وَلَا تَحْرِمْنَا وَآثِرْنَا وَلَا تُؤْثِرْعَلَيْنَا وَأَرْضِنَا وَأَرْضَ عَنَّا". ثُمَّ قَالَ: "أُنْزِلَ عَلَيَّ عَشْرُ آيَاتٍ مَّنْ أَقَامَهُنَّ دَخَلَ الْجَنَّةَ". ثُمَّ قَرَأَ: (قَدْ أَفْلَحَ الْمُؤْمِنُوْنَ، ٢٣: ١-١٠) حَتَّى خَتَمَ عَشْرَ آيَاتٍ . رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ.

2494. (13) [2/767-అపరిశోధితం]

'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) పై దైవవాణి అవతరించ బడినపుడు, ప్రవక్త (స) ముఖం ముందు మధురమైన శబ్దం వినపడేది. తేనెటీగలు ఎగురుతున్నట్లు శబ్దం వచ్చేది. ఒకసారి ప్రవక్త (స)పై దైవవాణి అవతరించసాగింది. మేము కొంత సేపు ప్రవక్త (స)వద్ద నిలబడి ఉన్నాం. దైవవాణి అవతరణ పూర్తయింది. ప్రవక్త (స) నుండి దైవవాణి తీవ్రత దూర మయింది. ప్రవక్త (స) కొంత విశ్రాంతి తీసుకున్నారు. ఆ తరువాత ప్రవక్త (స) ఖిబ్లా వైపు తిరిగి రెండు చేతులు ఎత్తి ఈ దు'ఆ పఠించారు. "అల్లాహుమ్మ 'జిద్నా వలా తన్ఖుస్నా వఅక్రిమ్నా వలాతు'హిన్నా, వ ఆతినా వలా త'హ్రిమ్నా, వ ఆసి'ర్నా వలా తూసి'ర్ అలైనా, వ అర్'జినా వర్'జఅన్నా." - 'ఓ నా ప్రభూ! నీవు మా స్థాయిని పెంచనూవద్దు, తగ్గించనూ వద్దు. మాకు గౌరవనాన్ని ప్రసాదించు. మమ్మల్ని అవమాన పరచకు. మాకు ప్రసాదించు, తప్పించకు. మమ్మల్ని పెంచి సంతోష పరచు. ఇతరులను మాకంటే పెంచకు, మమ్మల్ని సంతోష పరచు. మా పట్ల సంతోషం వ్యక్తం చేయి.' ఆ తరువాత ప్రవక్త (స), నాపై 10 ఆయతులు అవతరించబడ్డాయి. వాటిని ఆచరించి, వాటి ఆదేశాలను పాలించేవాడు స్వర్గంలో ప్రవేశిస్తాడు అని పలికి, "సూరహ్ అల్ముమినూన్, **23:1-10** ఆయతులు పఠించారు."[84] (అ'హ్మద్, తిర్మిజి')

## మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

٢٤٩٥ - [ ١٤ ] ( صحيح ) (٧٦٨/٢)

عَنْ عُثْمَانَ بْنِ حُنَيْفٍ قَالَ :إِنَّ رَجُلًا ضَرِيْرَ الْبَصَرِ أَتَى النَّبِيَّ صلى الله عليه وسلم فَقَالَ: ادْعُ اللهَ أَنْ يُعَافِيْنِيْ فَقَالَ: "إِنْ شِئْتَ

---

84) వివరణ-2494: సూరహ్ మూమిన్ మొదటి పది ఆయతులు ఇవి, 1. ఖద్అఫ్'ల'హల్ అల్ముమినూన్. 2. అల్లజీ'నహుమ్ ఫీ 'సలాతిహిమ్ 'ఖాషి'ఊన్ 3. వల్లజీ'న హుమ్ అనిల్ల'గ్వి ము'అరి'దూన్, 4. వల్లజీ'నహుమ్ లి'జ్జకాతి ఫా'యిలూన్. 5. వల్లజీ'నహుమ్ లిఫురూజిహిమ్ 'హాఫి''జూన్ 6. ఇల్లా 'అలా అ'జ్వాజిహిమ్ అవ్ మా మలకత్ అయ్మాను హుమ్ ఫ ఇన్నహుమ్ 'గైరుమలూమీన్, 7. ఫమనిబ్ త'గా వరాఅ' జా'లిక ఫ ఉలాయికహుముల్ 'ఆదూన్, 8. వల్లజీ'నహుమ్ లి అమానాతి హిమ్ వ 'అహ్దిహిమ్ రా'ఊన్, 9. వల్లజీ'న 'అలా 'సలాతిహిమ్ యు'హాఫి''జూన్, 10. ఉలాయిక హుముల్వారిసూన్.

అనువాదం: 1. వాస్తవానికి విశ్వాసులు సాఫల్యం పొందుతారు. 2. వారే! ఎవరైతే తమ నమాజులో వినమ్రతను పాటిస్తారో 3. మరియు ఎవరైతే వ్యర్థమైన మాటల నుండి దూరంగా ఉంటారో 4. మరియు ఎవరైతే విధిదానం (జకాత్) సక్రమంగా చెల్లిస్తారో. 5. మరియు ఎవరైతే తమ మర్మాంగాలను కాపాడుకుంటారో, 6. తమభార్య (అజ్వాజ్) లతో లేక తమ అధీనం (కుడిచేతి)లో ఉన్న బానిస స్త్రీలతో తప్ప, అలాం టప్పుడు వారు నిశ్చయంగా నిందార్హులు కారు. 7. కాని ఎవరైతే, దీనిని మించి కోరుతారో! అలాంటివారే వాస్తవంగా హద్దులను అతిక్రమించినవారు. 8. మరియు వారు ఎవరైతే తమ పూచీల (అమానతుల)ను మరియు తమ వాగ్దానాలను కాపాడుకుంటారో, 9. మరియు వారు ఎవరైతే తమ నమా'జ్‌లను కాపాడుకుంటారో, 10. అలాంటి వారే (స్వర్గానికి) వారసులు అవుతారు. (అల్ మూమినూన్, **23:1-10**)

دَعَوْتَ وَإِنْ شِئْتَ صَبَرْتَ فَهُوَ خَيْر لَكَ". قَالَ: فَادْعُهُ. قَالَ: فَأَمَرَهُ أَنْ يَتَوَضَأَ فَيُحْسِنَ الْوَضُوْءَ وَيَدْعُوْ بِهَذَا الدُّعَاءِ: "اَللّٰهُمَّ إِنِّيْ أَسْأَلُكَ وَأَتَوَجَّهُ إِلَيْكَ بِنَبِيِّكَ مُحَمَّدٍ نَبِيِّ الرَّحْمَةِ إِنِّي تَوَجَّهْتُ بِكَ إِلَى رَبِّيْ لِيَقْضِيَ لِيْ فِيْ حَاجَتِيْ هَذِهِ. اَللّٰهُمَّ فَشَفِّعْهُ فِيَّ". رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ حَسَنٌ صَحِيْحٌ غَرِيْبٌ.

2495. (14) [2/768-దృఢం]

'ఉస్మా'న్ బిన్ 'హునైఫ్ (ర) కథనం: ప్రవక్త (స) వద్దకు ఒక అంధుడు వచ్చి ఓ అల్లాహ్ ప్రవక్తా! అల్లాహ్ (త) నన్ను క్షేమంగా ఉంచమని (అంధత్వం దూరం చేయమని) దు'ఆ చేయండని విన్న వించుకున్నాడు. ప్రవక్త (స) 'ఒకవేళ నువ్వు కోరితే నీ గురించి దు'ఆ చేస్తాను. ఒకవేళ నువ్వు కోరితే ఓర్పు, సహనం వహించు. ఇది నీకు చాలా మంచిది,' అని అన్నారు. ఆ వ్యక్తి, "తమరు దు'ఆ చేయండని" అన్నాడు. ప్రవక్త(స) అతన్ని శుభ్రంగా వు'జూచేసి రమ్మని ఆదేశించారు. ఈ దు'ఆను పఠించమని అన్నారు.

"అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక వ అతవజ్జహు ఇలైక బినబియ్యిక ము'హమ్మదిన్ నబియిర్ర'హ్మతి ,ఇన్నీ తవజ్జ'హ్తు బిక ఇలా రబ్బీ లియఖ్జిదియలీ ఫీ 'హా'జతీ హా'జిహీ అల్లాహుమ్మ షఫ్ఫిహు ఫియ్య." - 'ఓ నా ప్రభూ! నిన్ను అర్థిస్తున్నాను. నీ కారుణ్య ప్రవక్త ము'హమ్మద్ (స) ద్వారా నీ వైపు మరలుతున్నాను. ఓ ప్రవక్తా! నేను మిమ్మల్ని నా అవసరాలను పరిష్కరించటానికి మీ ప్రభువు వైపు మరలిస్తున్నాను. దానివల్ల అల్లాహ్ (త)ను అవసరాలు పూర్తి చేయాలని, ఓ నా ప్రభూ! ప్రవక్త (స) నా గురించి చేసిన సిఫారసును స్వీకరించు." [85] (తిర్మిజి' / ప్రామాణికం, దృఢం, ఏకోల్లేఖనం)

85) వివరణ-2495: ఈ 'హదీసు' ద్వారా తెలిసిన విషయం ఏమిటంటే, ఎవరైనా ఒక పుణ్యాత్ముడి వద్దకు వెళ్ళి తనకోసం దు'ఆ చేయిస్తే, ఆ వ్యక్తి దు'ఆ చేస్తే అది ధర్మసమ్మతమే. అంటే సజీవుల దు'ఆయే వసీలాను చేయించవచ్చును. ఖుర్ఆన్‌లో అల్లాహ్ **ఆదేశం**, "యా అయ్యుహల్లజీ'న ఆమనుత్తఖుల్లాహ, వబ్త'గూ ఇలైహిల్ వసీలత, వ జాహిదూ ఫీ సబీలిహీ, లఅల్లకుమ్ తుఫ్లి'హూన్." (అల్ మాయిదహ్, **5:35**) - ' ఓ విశ్వాసులారా! అల్లాహ్ యందు భయ భక్తులు కలిగి ఉండండి. మరియు ఆయన సాన్నిధ్యానికి చేరే మార్గాన్ని అన్వేషించండి. మరియు ఆయన మార్గంలో నిరంతరం కృషిచేస్తే మీరు సాఫల్యం పొందవచ్చు.'

ఈ ఆయతులో వసీలహ్ అంటే సత్కార్యాలు. ప్రవక్త (స) వినయ విధేయతలు అన్నిటికంటే గొప్ప సత్కార్యాలు. షాహ్ వలియుల్లాహ్ ముహద్దిస్ దెహెల్వి "బలాగుల్ ముబీన్"లో అంధుడు పేర్కొనబడిన ఉల్లేఖనం గురించి వ్యాఖ్యానిస్తూ ఈ 'హదీసు'లో వసీలాకి ఉన్న రెండు మార్గాలూ ధర్మసమ్మత మైనవే అని పేర్కొన్నారు. 1. షిర్క్ ప్రభావం ఏమాత్రం లేని వారు. 2. షిర్క్‌కి దూరంగా ఉన్నవారు. అన్నిటికంటే సరైన పద్ధతి ఏమిటంటే ఇది ప్రవక్త (స) జీవితంలో జరిగిన ప్రత్యేక సంఘటన. ఆ అంధుడు మస్జిదె నబవీలో ప్రవక్త (స) వద్దకు వచ్చి రెండు రక'అతులు నఫిల్ నమా'జు చదివి తన దు'ఆలో ప్రవక్త (స) శుభనామంతో, యా నబియల్లాహ్ అని అర్థించి ఉండవచ్చు. చివరికి ప్రవక్త (స)కు అతనిపై జాలికలిగి అతని కొరకు దు'ఆ చేసారు. కనుక అల్లాహుమ్మ షఫ్ఫిహు అనే పదం వల్ల స్పష్టంగా ఇదే అర్థం అవుతుంది. అందువల్ల కొందరు ప్రవక్త (స) యొక్క ఈ అసాధారణ ఆచరణను మహిమలుగా పరిగణించారు. దీనిని మరోవిధంగా సమర్థించ బడింది. గొప్ప గొప్ప అనుచరుల్లో ఎవరూ తమ అవసరాలకు ఈ దు'ఆను చదవలేదు. అదేవిధంగా అనేక 'హదీసు'లను అనుచరులు ఆచరించలేదు. కనుక వీటిని సాంప్రదాయంగా స్వీకరించనక్కర లేదు. ఎందుకంటే ఈ దు'ఆను పఠించమని ప్రవక్త (స) ప్రజలకు ఆదేశించలేదు. కష్టాల్లోనూ ఈ దు'ఆను పఠించమని ఆదేశించలేదు. 'హదీసు'లో ఉన్న వాక్యాన్ని ప్రారంభం నుండి చివరి వరకు గమనిస్తే ఏ విధమైన లోపం లేదు. అంటే ఆ వ్యక్తి కేవలం సిఫారసు చేయమని విన్నవించుకోవటానికి వచ్చాడు. ఆ వ్యక్తి ప్రవక్త (స) జీవితంలో స్వయంగా వచ్చి ఇలా మాట్లాడాడు. "ఓ అల్లాహ్ ప్రవక్తా! నేను మిమ్మల్ని నా ప్రత్యేక అవసరం తీర్చటానికి తన ప్రభువు వైపు మరలిస్తున్నాను. నా అవసరం తీరాలని. ప్రవక్త (స) అతని సిఫారసు కోసం సిద్ధమయినపుడు ఆ వ్యక్తి అల్లాహ్‌ను ఓ అల్లాహ్! నా గురించిన ప్రవక్త (స) సిఫారసును స్వీకరించుఅని ప్రార్థించాడు. ఇది ఎలా ఉందంటే ఒక పేద వ్యక్తికి రాజు తరఫున కష్టం కలిగింది. ఆ వ్యక్తి మంత్రి వద్దకు వెళ్ళి ఇలా విన్నవించుకున్నాడు. మంత్రిగారు మీరు నాకేదైనా మార్గం చూపెట్టండి. దాని వల్ల నా కష్టం

٢٤٩٦ - [ ١٥ ] ( لم تتم دراسته ) (٧٦٩/٢)

وَعَنْ أَبِيْ الدَّرْدَاءِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم كَانَ مِنْ دُعَاءِ دَاوُدَ يَقُوْلُ: "اَللّٰهُمَّ إِنِّي أَسْأَلُكَ حُبَّكَ وَحُبَّ مَنْ

దూరమై పోవాలి. దానికి మంత్రిగారు రాజుగారి గురించి నాకు బాగా తెలుసు. ఆయనకు వినయ వినమ్రతలంటే చాలా ఇష్టం. అందువ్ల నీవు అతని సన్నిధిలో వినయవినమ్రతలతో అర్థించనంత వరకు నా సిఫారసు నీ గురించి ఏమాత్రం పనిచేయదు. అయితే రాజు గారి సన్నిధిలో ముందు దాన్ని వ్యక్తంచేసి ఓ మహాప్రభూ! తమరు మంత్రిగారిపై చాలా దయామయులు. నేను మీ మంత్రి గారి స్నేహితుణ్ని. ఆ స్నేహితుని ద్వారానే మీ సన్నిధిలో హాజరయ్యాను. అంతేకాదు, తమరి మంత్రిగారు కూడా మీ సన్నిధిలో హాజరై నా గురించి సిఫారసు చేస్తున్నారు. ఆ తరువాత నాతో అంటే మంత్రితో ఓ మంత్రివర్యా! వినయ వినమ్రతలతో నా సమస్యను పరిష్కరించటానికి రాజుగారి ముందు మిమ్మల్ని కార్యసాధకులుగా ప్రవేశపెట్టి మహారాజును సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను. అప్పుడు నేను నీ గురించి సిఫారసు చేస్తాను. అయితే నీవు కూడా ఏమరు పాటుగా ఉండకూడదు. (నా సిఫారసు తర్వాత) వెంటనే ఇలా విన్నవించుకోవాలి, "ఓ మహారాజా! నా గురించి మంత్రి వర్యుల సిఫారసు స్వీకరించండి. ఎందుకంటే నీవు స్వీకరించనిదే నేను సాఫల్యంపొందడం అసాధ్యం." ఉమర్ ఇస్‌తిస్‌ఖా సంఘటన సరిగ్గా దీనివంటిదే 'ఉమర్ సంఘటన కూడా, అతను ఇస్‌తిస్‌ఖాలో ప్రవక్త (స) పినతండ్రి 'అబ్బాస్ (ర)ను వసీలహ్‌గా నిలబెట్టారు. అంటే ఒకసారి వర్షాలు లేకపోవడం వల్ల 'ఉమర్ (ర) 'అబ్బాస్ (ర)ను అల్లాహ్ సన్నిధిలో నిలబెట్టి ఇలా దు'ఆ చేసారు, "ఓ మా ప్రభూ! మేము ఇంతకు ముందు వర్షం లేకపోవటం వల్ల నీ ప్రవక్త (స)ను వర్షం అర్థించటానికి సాధనంగా ఉపయోగించేవారు. ఇప్పుడు నీ ప్రవక్త మా మధ్య లేరు. అందువల్ల నీ ప్రవక్త పినతండ్రి 'అబ్బాస్ గారిని వసీలహ్ గా నీ సన్నిధిలో ప్రవేశపెట్టి ప్రార్థిస్తున్నాము. నువ్వు దయచేసి వర్షాన్ని కురిపించు. మా ఈ దు'ఆను స్వీకరించు. మేమంతా నీ ప్రవక్త కుటుంబాన్ని ప్రేమించేవాళ్ళం, విధేయత చూపేవాళ్ళం.

దీనివల్ల తెలిసిందేమిటంటే పై పద్ధతి ద్వారా సజీవంగా ఉన్న దైవభక్తులను తమ దు'ఆల స్వీకరణకొరకు వసీలాగా ఉపయోగించవచ్చును. ఇది ప్రవక్త (స) అనుచరుల సాంప్రదాయం. ఒకవేళ ఇది ప్రవక్త (స) సాంప్రదాయం అని అన్నా చెల్లుతుంది. ఇంతకు మించి మరేదీ ధర్మసమ్మతం కాదు. ఎందుకంటే ప్రవక్త (స) కూడా ఆ అంధునికి కేవలం ఈ విధంగా మాత్రమే వసీలహ్ ఉపయోగించమని ఉపదేశించారు. షిర్క్ నుండి తప్పించుకునే సులువైన పద్ధతి ఇదే. అది ఈ 'హదీసు'లో ఉంది. అంటే ఆ వ్యక్తిత్వం కేవలం ప్రవక్త (స) మాత్రమే. ప్రవక్త (స) వ్యక్తిత్వం దైవదౌత్య గుణగణాలు కలిగి ఉండటం వల్ల ముస్లిముల హృదయాల్లో ఆయన ప్రేమ ఉంది. ప్రవక్త (స) దైవదౌత్యాన్ని విశ్వసించడం విశ్వంలోని ప్రధాన విధి వంటిది. అంధుని ప్రార్థనలో ఉద్దేశ్యం ఏమిటంటే నేను నీ ప్రవక్త (స)ను విశ్వసించాను. నీ ముందు నేను నిలబెడు తున్న వ్యక్తి మహా ఉన్నతుడు. కనుక నీ ప్రవక్త సిఫారసును స్వీకరించి నన్ను కష్టాల నుండి గట్టెక్కించు. అల్లాహ్ (త)ను ప్రార్థించేవారు కొన్ని సమయాల్లో తన కోరికలను తీర్చుకోవడానికి కల్పిత సమస్యలను విన్నవించు కుంటాడు. అయితే అవి షిర్క్‌కు చేరనంతవరకు వారి దు'ఆ స్వీకరణకు కారణ భూతం అవుతుంది. అయితే ఈ కల్పిత సమస్యలు మెల్ల మెల్లగా ప్రజలను షిర్క్ సుడిగుండంలో పడవేస్తాయి. అందువల్లే ప్రవక్త (స) దీన్ని గురించి అనేకచోట్ల హెచ్చరించి ఉన్నారు. ఈ 'హదీసు'లో దీన్ని గురించి సూచించడం జరిగింది. ఇందులో యా నబీ, యా ము'హమ్మద్ అనేది కల్పిత ఉద్దేశ్యంగా ఉంది. వాస్తవంగా కాదు. కొందరు ఈ స్థానాన్ని గురించి ఇలా పేర్కొన్నారు. ఇందులో ప్రవక్త (స) గురించి పేర్కొనడం జరిగింది.

వసీలాలోని రెండు వక్రమార్గాలు: ఈ 'హదీసు'లో రెండు వక్రమార్గాలకు గురయ్యే భయం ఉంది. ఒకటి చాలా చెడ్డది. అన్నిటికంటే చెడ్డ మార్గం. రెండవది అన్నిటికంటే చాలా చెడ్డది. అదేమిటంటే ఈనాడు సమాధి పూజారుల పరిశుద్ధాత్మలను ప్రార్థించడం, వారిని మొరపెట్టుకోవటం ధరసమ్మతంగా భావిస్తున్నారు. కాని అది సరికాదు. అది పాపాన్ని పుణ్యంగా భావించడం అవుతుంది. అల్లాహ్ (త) మనందరినీ దీన్నుండి రక్షించుగాక! మరోచెడ్డ మార్గం ఏమిటంటే కొంతమంది ఈ 'హదీసు' ద్వారా తమ అవసరాలకు, తమ కాంక్షలకు పరిశుద్ధాత్మలను వేడుకోవటం, వారి సిఫారసు ద్వారా తమ దు'ఆ స్వీకరించబడుతుందని భావించడం ధర్మసమ్మతమని భావిస్తారు. వసీలహ్ గురించి పూర్తి వివరాలు కితాబుల్ వసీలహ్‌లో చూడగలరు.

يُحِبُّكَ وَالْعَمَلَ الَّذِيْ يُبَلِّغُنِيْ حُبَّكَ. اللّٰهُمَّ اجْعَلْ حُبَّكَ أَحَبَّ إِلَيَّ مِنْ نَفْسِيْ وَمَالِيْ وَ أَهْلِيْ وَمِنَ الْمَاءِ الْبَارِدِ". قَالَ: وَكَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا ذُكِرَ دَاوُدَ يُحَدِّثُ عَنْهُ يَقُوْلُ: "كَانَ أَعْبَدَ الْبَشَرِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هٰذَا حَدِيْثٌ حَسَنٌ غَرِيْبٌ .

2496. (15) [2/769-అపరిశోధితం]

అబూ దర్దా (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, దావూ'ద్ (అ) ఈ దు'ఆను పఠించేవారు,

''అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక 'హుబ్బక వ 'హుబ్బ మన్ యు'హిబ్బుక, వల్ 'అమలల్లజీ యుబల్లి'గునీ 'హుబ్బక, అల్లాహుమ్మజ్ అల్ 'హుబ్బక అహబ్బఇలయ్య మిన్ నఫ్సీ వమాలీ వ అహ్లీ వమినల్ మాయిల్బారిది.'' - 'ఓ అల్లాహ్! నేను నీ ప్రేమను, నీ ప్రియుల ప్రేమను నిన్ను కోరుతున్నాను. ఇంకా నీ ప్రేమ వరకు చేర్చే ఆచరణను అర్థిస్తున్నాను. ఓ అల్లాహ్ నీ ప్రేమను అన్నిటికంటే ప్రియమైనదిగా అంటే నా ప్రాణం, నా ధనం, నా కుటుంబం, చల్లని నీటికంటే ప్రియమైనదిగా నిర్ణయించు.'

ఉల్లేఖనకర్త కథనం: ప్రవక్త (స) దావూ'ద్ అలైహిస్సలామ్ గురించి ప్రస్తావించినా, అతని గురించి ఏదైనా వివరించినా దావూ'ద్ (అ) తన కాలంలో అందరికంటే అధికంగా దైవారాధనలో నిమగ్నమై ఉండేవారు అని చెప్పేవారు. (తిర్మిజి' / ప్రామాణికం-ఏకోల్లేఖనం)

٢٤٩٧ - [ ١٦ ] ( صحيح ) (٧٦٩/٢)

وَعَنْ عَطَاءِ بْنِ السَّائِبِ عَنْ أَبِيْهِ قَالَ: صَلَّى بِنَا عَمَّارُ بْنُ يَاسِرٍ صَلَاةً. فَأَوْجَزَ فِيْهَا فَقَالَ لَهُ بَعْضُ الْقَوْمِ: لَقَدْ خَفَّفْتَ وَأَوْجَزْتَ الصَّلَاةَ. فَقَالَ أَمَا عَلَيَّ ذٰلِكَ لَقَدْ دَعَوْتُ فِيْهَا بِدَعَوَاتٍ سَمِعْتُهُنَّ مِنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. فَلَمَّا قَامَ تَبِعَهُ رَجُلٌ مِّنَ الْقَوْمِ هُوَ أَبِيْ غَيْرَ أَنَّهُ كَنَى عَنْ نَفْسِهِ فَسَأَلَهُ عَنِ الدُّعَاءِ. ثُمَّ جَاءَ فَأَخْبَرَ بِهِ الْقَوْمَ: "اَللّٰهُمَّ بِعِلْمِكَ الْغَيْبَ وَقُدْرَتِكَ عَلَى الْخَلْقِ أَحْيِنِيْ مَا عَلِمْتَ الْحَيَاةَ خَيْرًا لِّيْ وَتَوَفَّنِيْ إِذَا عَلِمْتَ الْوَفَاةَ خَيْرًا لِّيْ. اَللّٰهُمَّ وَأَسْأَلُكَ خَشْيَتَكَ فِيْ الْغَيْبِ وَالشَّهَادَةِ وَأَسْأَلُكَ كَلِمَةَ الْحَقِّ فِي الرِّضَى وَالْغَضَبِ وَأَسْأَلُكَ الْقَصْدَ فِيْ الْفَقْرِ وَالْغِنَى وَأَسْأَلُكَ نَعِيْمًا لَا يَنْفَدُ وَأَسْأَلُكَ قُرَّةَ عَيْنٍ لَا تَنْقَطِعُ وَأَسْأَلُكَ الرِّضَى بَعْدَ الْقَضَاءِ وَأَسْأَلُكَ بَرْدَ الْعَيْشِ بَعْدَ الْمَوْتِ وَأَسْأَلُكَ لَذَّةَ النَّظْرِ إِلَى وَجْهِكَ وَالشَّوْقَ إِلَى لِقَائِكَ فِيْ غَيْرِ ضَرَّاءَ مُضِرَّةٍ وَلَا فِتْنَةٍ مُضِلَّةٍ. اَللّٰهُمَّ زَيِّنَّا بِزِيْنَةِ الْإِيْمَانِ وَاجْعَلْنَا هُدَاةً مَّهْدِيِّيْنَ". رَوَاهُ النَّسَائِيُّ.

2497. (15) [2/769-దృఢం]

'అ'తా' బిన్ సా'యిబ్ తన తండ్రిద్వారా కథనం, 'అమ్మార్ బిన్ యా'సిర్ మాకు నమా'జ్ చాలా సంక్షిప్తంగా చది వించారు. కొంతమంది, "ఈ వేళ మీరు చాలా సంక్షిప్తంగా నమా'జు చదివించారు,'' అని అన్నారు. దానికి 'అమ్మార్ బిన్యాసిర్ సమాధానం ఇస్తూ, "సంక్షిప్తంగా నమా'జు చదవటం నాకేం నష్టమైన పనికాదు. ఎందుకంటే ఈ నమా'జులో నేను ప్రవక్త(స) పఠిస్తూ ఉండగా విన్న దు'ఆలను పఠించాను,' అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత 'అమ్మార్ బిన్ యా'సిర్ అక్కడి నుండి బయలు దేరి వెళుతుండగా ఒక వ్యక్తి ఆయన వెంట వెళ్ళాడు. ఆ వ్యక్తి మా నాన్నగారు 'సాయిబ్ 'అమ్మార్ నుండి ఆ దు'ఆ కనుక్కొని తిరిగి వచ్చి ప్రజలకు తెలిపారు. ఆ దు'ఆ ఇది. "అల్లాహుమ్మ బి'ఇల్మికల్ 'గైబ, వఖుద్రతిక 'అలల్ 'ఖల్ఖి, అ'హ్యినీ మా 'అలిమ్తల్ 'హయాత 'ఖైరల్లీ, వతవప్పనీ ఇజా' 'అలిమ్తల్ వఫాత 'ఖైరల్లీ, అల్లాహుమ్మ వ అస్అలుక 'ఖష్యతక ఫిల్'గైబి వష్షహాదతి, వఅస్అలుక కలిమతల్ 'హఖ్ఖి ఫిర్రి'దా వల్ 'గజబి, వ అస్అలుకల్ ఖస్ద ఫిల్ ఫఖ్రి వల్'గినా, వ అస్అలుక నయీమన్ లాయన్ఫు'దు, వఅస్అలుక ఖుర్రత ఐనిన్ లా తన్ఖతి'ఉ, వఅస్అలు క ర్రిజా బాదల్ ఖ'దాయి, వఅస్అలుక బర్దల్ఐషి బ'అదల్ మౌతి, వ అస్అలుక లజ్జతన్నజ'రి ఇలా వజ్'హిక, వష్షౌఖ ఇలా లిఖాయిక, ఫీ 'గైరి 'దర్రాఅ ము'దిర్రతిన్, వలా ఫిత్నతిన్ ము'దిల్లతిన్. అల్లాహుమ్మ 'జయ్యిన్నా బి'జీనతిల్ ఈమాని, వజ్అల్నా హుదాతన్ మహ్దియ్యీన్.'' - 'ఓ అల్లాహ్! నీ అగోచర జ్ఞానం శుభంతో, సృష్టితాలపై నీ శక్తి ద్వారా నాకు జీవితం శుభకరంగా ఉన్నంతవరకు సజీవంగా ఉంచు. ఇంకా నా చావు నాకు శుభకరమైనపుడు నాకు చావు ప్రసాదించు. ఓ అల్లాహ్! సంతోషంలో ఆగ్రహంలో నాకు సత్యం, న్యాయం పలికే భాగ్యాన్ని ప్రసాదించు. ఇంకా కష్టాల్లోనూ సుఖాల్లోనూ నాకు మధ్యేమార్గాన్ని ప్రసాదించు. ఓ అల్లాహ్ నేను నశించని అనుగ్రహాలు, కంటిచలువ అర్థిస్తున్నాను. నా పట్ల నీ తీర్పు తరువాత నీ సంతృప్తిని కోరుతున్నాను. ఇంకా నేను మరణం తరువాత సుఖజీవితాన్ని అర్థిస్తున్నాను. ఇంకా నీ ముఖాన్ని చూచే మాధుర్యాన్ని, ఎటు వంటి కష్టం లేని నిన్ను కలిస్తే ఉత్సాహాన్ని, ఎటువంటి

''అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక స్సి'హ్హత వల్ ఇఫ్ఫత వల్ అమానత వ'హుస్నల్ 'ఖులుఖి వర్రి'దా బిల్ ఖదర్.'' - 'ఓ నా ప్రభూ! నేను నిన్ను ఆరోగ్యం, దైవభీతి, అమానతు, సద్గుణాలు, విధివ్రాతపై సంతృప్తు లను అర్థిస్తున్నాను.' (బైహఖీ)

٢٥٠١ - [ ٢٠ ] ( لم تتم دراسته ) (٧٧٠/٢)

وَعَنْ أُمِّ مَعْبَدٍ قَالَتْ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "اَللّٰهُمَّ طَهِّرْ قَلْبِيْ مِنَ النِّفَاقِ وَعَمَلِيْ مِنَ الرِّيَاءِ وَلِسَانِيْ مِنَ الْكَذِبِ وَعَيْنِيْ مِنَ الْخِيَانَةِ. فَإِنَّكَ تَعْلَمُ خَائِنَةَ الْأَعْيُنِ وَمَا تُخْفِيْ الصُّدُوْرُ". رَوَاهُمَا الْبَيْهَقِيُّ فِيْ الدَّعْوَاتِ الْكَبِيْرِ.

2501. (20) [2/770-అపరిశోధితం]

ఉమ్మె మ'అబద్ (ర) కథనం: ప్రవక్త (స)ను ఈ దు'ఆ పఠిస్తూ ఉండగా నేను విన్నాను,

''అల్లాహుమ్మ 'తహ్హిర్ ఖల్బీ, మినన్నిఫాఖి, వ 'అమలీ మినర్రియాయి', వలిసానీ మినల్ కజి'బి, వ 'ఐనీ మినల్ 'ఖియానతి, ఫఇన్నక త'అలము 'ఖాయి నతల్ అ'అయుని వమాతు'ఖ్ఫి'స్సుదూర్.'' - 'ఓ నా ప్రభూ! కాపట్యం నుండి నా హృదయాన్ని, నా ఆచరణ ను చూపుగోలు నుండి, నా నాలుకను అసత్యం నుండి, నా కళ్ళను ద్రోహం నుండి పరిశుభ్రపరచు. ఎందు కంటే నిస్సందేహంగా కళ్ళద్రోహాన్నీ, హృదయాలు దాచే వాటిని సైతం నీకు తెలుసు.' (బైహఖీ)

٢٥٠٢ - [ ٢١ ] ( صحيح ) (٧٧٠/٢)

وَعَنْ أَنَسٍ:أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم عَادَ رَجُلًا مِنَ الْمُسْلِمِيْنَ قَدْ خَفَتَ فَصَارَمِثْلَ الْفَرْخِ فَقَالَ لَهُ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "هَلْ كُنْتَ تَدْعُو اللهَ بِشَيْءٍ أَوْ تَسْأَلُهُ إِيَّاهُ؟" قَالَ: نَعَمْ كُنْتُ أَقُوْلُ: اَللّٰهُمَّ مَا كُنْتَ مُعَاقِبِيَّ بِهِ فِيْ الْآخِرَةِ فَعَجِّلْهُ لِيْ فِيْ الدُّنْيَا. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "سُبْحَانَ اللهِ لَا تُطِيْقُهُ وَلَا تَسْتَطِيْعُهُ أَفَلَا قُلْتَ: ("اَللّٰهُمَّ آتِنَا فِيْ الدُّنْيَا حَسَنَةً وَّفِيْ الْآخِرَةِ حَسَنَةً وَّقِنَا عَذَابَ النَّارِ"، ٢: ٢٠١). قَالَ: فَدَعَا اللهَ بِهِ فَشَفَاهُ اللهُ . رَوَاهُ مُسْلِمٌ .

2502. (21) [2/770-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) అనారోగ్యంగా ఉన్న ఒక ముస్లిమ్‌ను పరామర్శించడానికి వెళ్ళారు. అతడు పక్షి పిల్లలా చాలా బలహీనుడైపోయాడు. ప్రవక్త (స) అతన్ని, ''నువ్వు అల్లాహ్ (త)ను ప్రార్థించావా లేదా అల్లాహ్ (త)ను అర్థించావా,'' అని అడిగారు. దానికి ఆ వ్యక్తి, ''అవును, నేను 'అల్లాహుమ్మ మాకున్త

అవమానం లేని పరీక్షను కోరుతున్నాను. ఓ అల్లాహ్! విశ్వాసం ద్వారా మమ్మల్ని అలంకరించు. మమ్మల్ని రుజు మార్గగాముల మార్గదర్శిగా చేయి.' (నసాయి')

٢٤٩٨ - [ ١٧ ] ( لم تتم دراسته ) (٧٧٠/٢)

وَعَنْ أُمِّ سَلَمَةَ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ يَقُوْلُ فِيْ صَلَاةِ الْفَجْرِ: "اَللّٰهُمَّ إِنِّيْ أَسْأَلُكَ عِلْمًا نَافِعًا وَعَمَلًا مُّتَقَبَّلًا وَرِزْقًا طَيِّبًا". رَوَاهُ أَحْمَدُ وَابْنُ مَاجَهْ وَالْبَيْهَقِيُّ فِيْ الدَّعْوَاتِ الْكَبِيْرِ.

2498. (17) [2/770-అపరిశోధితం]

ఉమ్మె సలమహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఫజ్ర్ నమా'జు తర్వాత ఈ దు'ఆ పఠించేవారు, ''అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక 'ఇల్మన్ నాఫిఅన్ వ అమలన్ ముతఖబ్బలన్ వరి'జ్ఖన్ తయ్యిబన్.'' – 'ఓ అల్లాహ్! నేను లాభం చేకూర్చే జ్ఞానాన్ని, స్వీకరించ బడే కర్మను, పరిశుద్ధ ఉపాధికి నిన్ను అర్థిస్తున్నాను.' (ఇబ్నె మాజహ్, బైహఖీ-ద'అవాతుల్ కబీర్)

٢٤٩٩ - [ ١٨ ] ( لم تتم دراسته ) (٧٧٠/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: دُعَاءٌ حَفِظْتُهُ مِنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم لَا أَدْعُهُ: "اَللّٰهُمَّ اجْعَلْنِيْ أُعْظِمُ شُكْرَكَ وَأُكْثِرُ ذِكْرَكَ وَأَتَّبِعُ نُصْحَكَ وَأَحْفَظُ وَصِيَّتَكَ". رَوَاهُ التِّرْمِذِيُّ.

2499. (18) [2/770-అపరిశోధితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ఈ దు'ఆను నేను ప్రవక్త (స) నుండి విని కంఠస్తం చేసుకున్నాను. దీన్ని ఎప్పుడూ వదిలేవాడిని కాను. అంటే ఎల్లప్పుడూ చదువుతూ ఉంటాను.

''అల్లాహుమ్మజ్అల్‌నీ ఉ'అజిము షుక్‌రక, వ ఉక్ సిరు జిక్‌రక, వఅత్తబిఉ నుస్'హక, వఅ'హ్ఫి'జు వ'సియ్యతక.'' - 'ఓ అల్లాహ్! నన్ను నీ చాలా గొప్ప కృతజ్ఞుడిగా చేయి, ఎల్లప్పుడూ నిన్ను గుర్తుచేసే వాడిగా చేయి. నన్ను నీ బోధనలను అనుసరించే వానిగా, గుర్తుంచే వానిగా చేయి.'' (తిర్మిజి')

٢٥٠٠ - [ ١٩ ] ( لم تتم دراسته ) (٧٧٠/٢)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "اَللّٰهُمَّ إِنِّيْ أَسْأَلُكَ الصِّحَّةَ وَالْعِفَّةَ وَالْأَمَانَةَ وَحُسْنَ الْخُلُقِ وَالرِّضَى بِالْقَدْرِ. رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ الدَّعْوَاتِ الْكَبِيْرِ

2500. (19) [2/770-అపరిశోధితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'అమ్ర్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచించేవారు,

ము'ఆఖిబియ్యి బిహీ ఫిల్'ఆ'ఖిరతి, ఫఅజ్జిల్‌హు లీ ఫిద్దునియా." - 'ఓ అల్లాహ్! నువ్వు నన్ను పరలోకంలో ఇవ్వదలచుకున్న శిక్షను భూలోకం లోనే త్వరగా ఇచ్చివేయి,' అని ప్రార్థించాను" అని అన్నాడు. ప్రవక్త (స) అది విని, "అల్లాహ్ (త) పరిశుద్ధుడు, నువ్వు అల్లాహ్ (త) శిక్షను భూలోకంలోనూ, పరలోకం లోనూ భరించలేవు. నువ్వు,

"అల్లాహుమ్మ అ'అతినా ఫిద్దునియా 'హసనతన్ వఫిల్ 'ఆ'ఖిరతి 'హసనతన్ వ ఖినా 'అజాబన్నార్." (అల్-బఖరహ్, **2:201**) - 'ఓ మా ప్రభూ! నువ్వు మాకు ఇహలోకం లోనూ మంచిని ప్రసాదించు, ఇంకా మాకు పరలోకంలోనూ మంచిని ప్రసాదించు,' అని ఎందుకు ప్రార్థించలేదని అన్నారు. అప్పుడా వ్యక్తి ఈ దు'ఆ ద్వారా అల్లాహ్‌ను ప్రార్థించాడు, అల్లాహ్ (త) అతనికి స్వస్థతను ప్రసాదించాడు. (ముస్లిమ్)

٢٥٠٣ - [ ٢٢ ] ( لم تتم دراسته ) (٧٧١/٢)

وَعَنْ حُذَيْفَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يَنْبَغِيْ لِلْمُؤْمِنِ أَنْ يُّذِلَّ نَفْسَهُ". قَالُوْا: وَكَيْفَ يُذِلُّ نَفْسَهُ؟ قَالَ: "يَتَعَرَّضُ مِنَ الْبَلَاءِ لِمَا لَا يُطِيْقُ". رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ وَالْبَيْهَقِيُّ فِيْ شُعَبِ الْإِيْمَانِ.

وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ حَسَنٌ غَرِيْبٌ.

2503. (22) [2/771-అపరిశోధితం]

'హుజైఫహ్ (ర) కథనం: ప్రవక్త (స) 'తన్ను తాను పరాభవంపాలు చేయడం విశ్వాసికి తగదు,' అని అన్నారు. అక్కడున్నవారు, 'తన్ను తాను ఎలా పరాభవం పాలు చేస్తాడు,' అని అడిగారు. దానికి ప్రవక్త (స) "తట్టుకునే శక్తిలేని కష్టాలకు, నష్టాలకు, ఆపదలకు గురికావడం," అని సమాధానం ఇచ్చారు. (తిర్మిజి'/ప్రామాణికం-ఏకోల్లేఖనం, ఇబ్నె మాజహ్, బైహఖీ-షు'అబిల్ ఈమాన్)

٢٥٠٤ - [ ٢٣ ] ( لم تتم دراسته ) (٧٧١/٢)

وَعَنْ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: عَلَّمَنِيْ رَسُوْلُ اللهِ صلى الله عليه و سلم قَالَ: "قُلْ اَللّٰهُمَّ اجْعَلْ سَرِيْرَتِيْ خَيْرًا مِّنْ عَلَانِيَتِيْ وَاجْعَلْ عَلَانِيَتِيْ صَالِحَةً. اَللّٰهُمَّ إِنِّيْ أَسْأَلُكَ مِنْ صَالِحِ مَا تُؤْتِيْ النَّاسَ مِنَ الْأَهْلِ وَالْمَالِ وَالْوَلَدِ غَيْرِالضَّالِّ وَلَا الْمُضِلِّ". رَوَاهُ التِّرْمِذِيُّ.

2504. (23) [2/771-అపరిశోధితం]

'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) నాకు ఈ దు'ఆ నేర్పి దీన్ని పఠిస్తూఉండు అని అన్నారు.

"అల్లాహుమ్మజ్ అల్ సరీరతీ 'ఖైరన్ మిన్ 'అలానియతీ, వజ్అల్ 'అలానియతీ 'సాలి'హతన్, అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక మిన్'సాలి'హి మ్మా తూతీన్నాస మినల్ అహ్లి వల్ మాలి వల్ వలది గైరిజ్జాల్లి వల్ ముజిల్లి." - 'ఓ అల్లాహ్! నా ఆంతర్యాన్ని బాహ్యం కంటే మంచిగా చేయి. నా బాహ్యాన్ని మంచిగా మార్చు. ఓ అల్లాహ్! నీవు ప్రజలకు ఇచ్చే దాని కంటే మంచి విషయాన్ని నేను కోరుతున్నాను. అంటే భార్య, సంపదలు, సంతానం మార్గభ్రష్టతకు గురికానివి, మార్గ భ్రష్టతకు గురిచేయనివి. (తిర్మిజి')

*****